## ధరణితో రైతులకు మేలు..



పాలకుర్తి నవంబర్ 20 : ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ధరణి ఫోర్టల్‌ను రద్దు చేస్తే పూర్వకాలం నాటి పైరవీరుల రాజ్యం ఏలుతుంది. దీంతో దళారుల ప్రమేయం పెరిగి రైతుల భూములను గోలోమాల్ చేసే అవకాశం ఏర్పడుతుంది. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ రైతుల మధ్య అగాథం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ వస్తే మళ్లీ రైతులకు గోస మొదలైనట్లే. పట్టాదారు స్థానంలో తిరిగి అనుభవదారు, మాన్యందారు కాలమ్‌లు పెట్టడంతో నిజమైన పట్టాదారుకు తిప్పలు తప్పవు. రోజుల తరపడి అధికారులు, లీడర్ల చుట్టూ తిరిగే రోజులు మళ్లీ తెస్తమని కాంగ్రెస్ అంటున్నది. ఏది ఏమైనా ధరణి వ్యవస్థ ఉండాలి.

*- పుర్మ రఘుపాల్‌రెడ్డి, రైతు మల్లంపల్లి, పాలకుర్తి*

## ధరణి తొలగిస్తే..దళారీ వ్యవస్థ మళ్లొస్తది..



పెద్దవంగర, నవంబర్ 20 : మూడు గంటల కరెంట్ వస్తే.. వ్యవసాయ సాగు కష్టమే.. రైతు పంటకు ఎప్పుడు కరెంట్ వస్తదో తెల్వదు. రాత్రి ఇస్తే ఎన్నో ఇబ్బందులు పడాల్సిందే.. రాత్రి పూట పాములు, తేళ్లతో ఇబ్బందులు ఎదురైనట్లే. 10హెచ్‌పీ మోటర్లు బోర్లలో వేస్తే.. భూమిలోపల నీళ్లు ఉండొద్దా.. వాటితో మోటర్లు కాలిపోతయ్. వాటిని ఇప్పుడు కొనాలంటే రూ.లక్ష కావాల్సిందే. వాటికి పెట్టుబడి ఎట్లా. రైతును ఆగం చేసేందుకే కాంగ్రెస్ వాళ్లు ఇలా చేస్తుండ్లు. ధరణిని రద్దు చేస్తే.. ఆఫీసుల వద్ద మల్లా దళారీవ్యవస్థ వస్తది. రైతుకు భూముల్లో ఇబ్బందులైతది. ఇప్పుడే మంచిగా ఉంది.

*- జాటోత్ వెంకన్న, మోత్యా తండా జీపీ శంకర్ తండా, పెద్దవంగర మండలం, మహబూబాబాద్ జిల్లా*





గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి దయాకర్‌రావు

## కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

తొర్రూరు, నవంబర్ 20 : ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ నుంచి నాంచారిమడూర్ గ్రామ ఎస్సీ కాలనీ వాసులు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బాల లోకేశ్, పరిగెల ప్రవీణ్, గిద్దె వినయ్, గిద్దె వినిత్, తదితరులున్నారు.

## 'ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు'

పెద్దవంగర, నవంబర్ 20 : ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రతిపక్షాలు ఆగమాగమవుతూ.. ఏం చేయాలో తెలియక ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ నేతలు, మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు కు ఓటేసీ మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ లచ్చమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, కొమురెల్లి, మహిళలు పాల్గొన్నారు.

## 'నిబంధనలు పాటించాలి'

పెద్దవంగర, నవంబర్ 20 : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు సీఐ వై. సత్యనారాయణ సూచించారు. సోమవారం మండలంలోని అవుతాపురం, పోచంపల్లి గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ దళాలతో కలిసి కవాతు ఆయన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్సై పి.రాజు, ఏఎస్సై కుమారస్వామి, బీఎస్‌ఎఫ్ దళాలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## 'ఎర్రబెల్లి' మా దేవుడు..

పెద్దవంగర, నవంబర్ 20 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచార రథం సోమవారం వచ్చింది. అక్కడే ఉన్న ది వ్యాంగురాలు కాసాని కొమలతతోపాటు ఆమె త ల్లి సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ప్రచార రథంపై ఉన్న చిత్రపటానికి మొక్కుతూ మా పాలిట దేవుడన్నారు. మా ఓటు మంత్రి దయాన్నకేనని ఆనందంతో ఉప్పొంగారు.

# ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ అండ

- ఉచిత చేపపిల్లల పంపిణీ ఆయన ఘనతే
- ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 20 : ముదిరాజ్ కులస్తులకు సీఎం కేసీఆర్ దన్నుగా నిలిచి ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేయూతనిచ్చారని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం తొర్రూరులోని ఎల్‌వైఆర్ గార్డెన్ ఆవరణలో నిర్వహించగా ఎమ్మెల్సీ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్‌తో కలిసి వేలాదిగా ముదిరాజ్ కులస్తులు హాజరయారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకంపై హక్కును కల్పించిందన్నారు. కేవలం సొసైటీ సభ్యులకే కాకుండా ముదిరాజ్ కులస్తులు చేపల విక్రయంపై ఆధారపడిన వారికి మార్కెటింగ్ కోసం వాహనాలను సమకూర్చారని చెప్పారు. ఉచితంగా చేప విత్తనాన్ని అందజేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే ఉందన్నారు. నిరుపేద ముదిరాజ్ పిల్లల చదువు తగ్గట్టుగా ట్రైనింగ్ ఇచ్చి మంచి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. ముదిరాజ్ లందరికీ గృహాలు మంజూరు చేస్తామన్నారు. కొత్తగా ఇల్లు కట్టుకుని అప్పు చేసిన వారిని ఆర్థికంగా ఆదుకునే బాధ్యత తనదేనన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తీసుకొచ్చిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శాసనసభ మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ మాట్లాడుతూ మోసకారి కాంగ్రెస్ మాటలను పట్టించుకోవద్దని పిలుపునిచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం మన వెంట ఉండే ప్రజల మనిషి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కొత్తూరు రమేశ్ సభాధ్యక్షతన నిర్వహించిన ఈ సమ్మేళనంలో పాలకుర్తి నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ కన్వీనర్ చిక్కుడు రాములు, అధ్యక్షుడు మాచెర్ల ఎల్లయ్య, వరంగల్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, యూత్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు శోభన్, గంధం చంద్రమూర్తి, సాదు రాములు, సోమశేఖర్, కాశీనాథం, దయాకర్, సురేశ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, జడ్పీటీసీ శ్రీనివాసరావు

## మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ ప్రచారం

పాలకుర్తి రూరల్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని బీక్యానాయక్ పెద్ద తండాలో జీసీసీ రాష్ట్ర మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీనాయక్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ గిరిజన యువజన విభాగం ఆధ్వర్యంలో బానోత్ మహేందర్‌నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, లకావత్ సురేశ్‌నాయక్, లకావత్ నాగరాజునాయక్‌ల ఆధ్వర్యంలో కొండాపురం, జోగ్యా తండా, మేకల తండా, పెద్ద తండా బీ, దుబ్బ తండాల్లో మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలకుర్తిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, గూడూరులో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ముత్తారం, దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల గ్రామాల్లో దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, జిలుకర శ్రీనివాస్, దిండిగాల్ల వెంకన్న, చిట్యాల సంధ్యారాణి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ప్రచారం చేశారు.

## 'సీఎం కేసీఆర్‌తోనే తండాలకు గుర్తింపు'

పెద్దవంగర, నవంబర్ 20 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలోనే తండాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని గిరిజన సమన్వయ సమితి కోఆర్డినేటర్ జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బానోత్ రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గిరిజన ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులులతో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి గిరిజనులలో దైవ భావాన్ని పెంపొందించే విధంగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు పాలకుర్తి అభివృద్ధి ప్రదాత, మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గిరిజన తండాల సర్పంచులు భీమానాయక్, రాజేందర్‌నాయక్, పటేల్‌నాయక్, నాయకులు పూల్‌సింగ్, గోపాల్‌నాయక్, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

# అభివృద్ధిని చూసి దయాకర్‌రావును గెలిపించాలి

### రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 20 : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎనస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని చింతలపల్లి, వెలికట్ట గ్రామాల్లో నిర్వహించి ప్రచారంలో ఆయన మాట్లాడారు. ''నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎస్సారెస్పీ ఫేజ్-2 కాల్వలు తవ్వించాను.. కానీ పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉండి ఎస్సారెస్పీ నీళ్ల గురించి ఏనాడూ పట్టించుకోలేదు'' అని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని నీటితో ప్రతి ఊరిలోని చెరువులు, కుంటలు జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. మన ప్రాంతంలో నీళ్ల కోసం దయాకర్‌రావు ఆనాడు బాబ్లీలో పోరాటం చేశారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టానని, ఆరోగ్యపరంగా ఎంత పెద్ద సమస్య ఉన్నా తీర్చడానికి నేనున్నానని తెలిపారు. దయాకర్‌రావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల వెంకటనారాయణగౌడ్, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఇన్‌చార్జి శ్రీనివాసరావు, సర్పంచ్ పోసాని పుష్పలీల ఎంపీటీసీ బత్తుల మల్లమ్మాయాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపిరెడ్డి, దేవేందర్‌రావు, మాజీ సర్పంచ్ రాజకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగభూషణం, ఉపాధ్యక్షులు కొమ్ము ప్రవీణ్, లేగల వెంకటరెడ్డి, మాచర్ల వెంకన్న, ఎన్ సతీశ్, ఎడ్ల వెంకటరెడ్డి, అశోక్, యాకయ్య, కవిత, కార్యదర్శి బంధు రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ బాలకృష్ణ, యూత్ అధ్యక్షులు దీకొండ సంతోష్, కోమల లింగారావు, దీకొండ రాంబాబు, విశ్వకాంత్, రాయిశెట్టి వెంకన్న, అనిల్‌రావు, రాజు, కాలునాయక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.